సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్
- వరద ప్రాంతాల్లో పర్యటన.. పెద్దాసుపత్రిలో వైద్యులతో సమీక్ష

మాట్లాడుతున్న కమిషనర్ కర్ణన్

ఖమ్మం/ ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 3: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కేఎంసీ కమిషనర్ అభిషేక్‌లతో పర్యటించిన ఆయన.. ఇంటింటికీ వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. నష్టాన్ని చూసిన కమిషనర్.. వారికి ఏమేం కావాలో అడిగి తెలుసుకున్నారు. మొబైల్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేశామని, ఇంటింటికీ మొబైల్ బృందాలు వస్తాయని తెలిపారు.

వైద్యాధికారులతో సమీక్ష..

'భారీ వర్షాలకు వరదలు పోటెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలుతాయి. ప్రజలకు అందించే వైద్యసేవల పట్ల జిల్లా సార్వజనీన ఆసుపత్రి యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి' అని రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్.. జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. రెండు రోజుల జిల్లా పర్యటన కోసం మంగళవారం ఖమ్మం వచ్చిన ఆయన.. మంగళవారం ఉదయం పెద్దాసుపత్రిని సందర్శించారు. వివిధ వార్డులను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. సాయంత్రం మరోసారి వచ్చి సమీక్ష నిర్వహించారు.

జిల్లా అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

ఖమ్మం, సెప్టెంబర్ 3: ఖమ్మం నగర కార్పొరేషన్ కార్యాలయంలో వరద సహాయక చర్యలపై మంత్రి తుమ్మలచ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్ని మంత్రి ఆదేశించారు. అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతగా నిర్వహించాలని తెలిపారు. తాగునీరు, భోజనంతో పాటు ప్రత్యేకంగా పాలు అందించాలని ఆదేశించారు. సమీక్షలు శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డీఆర్‌డీవో సన్యాసయ్య, నాయకులు రాయల నాగేశ్వరరావు, కమర్తపు మురళీ ఉన్నారు.

వైరా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్, రైతులకు పురస్కారాలు

వైరాటౌన్, సెప్టెంబర్ 3: వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే రవికుమార్‌కు విశ్వవిద్యాలయ రాష్ట్ర ఉత్తమ విస్తరణ శాస్త్రవేత్త, వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన రాణాప్రతాప్‌కు సీఆర్ఐ పంప్స్ ఉత్తమ రైతుగా, రఘునాథపాలెం మండలం కోయలచిలక గ్రామానికి చెందిన సీహెచ్ రామారావుకు పీజేటీఎస్ఏయూ ఉత్తమ రైతుగా అవార్డు అందుకున్నారు. సెంట్రల్‌యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ఉప కులపతి ప్రొఫెసర్ బీజే రావు, అగ్రికల్చరల్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కమిషనర్ ఎం.రఘునందన్‌రావు, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పీ రఘురాంరెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం..కాపాడిన పోలీసులు

సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 3: కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఒక మహిళను పోలీసులు కాపాడారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక జవహర్ నగర్‌కు చెందిన సంజన భర్తతో మంగళవారం తామర చెరువు కట్టపై ఘర్షణ పడింది. వెంటనే ఆమె క్షణికావేశంలో చెరువులోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కానిస్టేబుల్స్ చెన్నారావు, శ్రీనివాస్, ఇమ్రాన్, కరుణాకర్, రమాదేవి ఘటనా స్థలానికి చేరుకుని సంజనను రక్షించి 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వరద బాధితులకు సహాయంగా శిక్షణ కానిస్టేబుళ్లు

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 3: మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నిరాశ్రయులైన ప్రజలకు శిక్షణ కానిస్టేబుల్స్ సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆధ్వర్యంలో 525 మంది శిక్షణ కానిస్టేబుల్స్ ఖమ్మం రూరల్ మండలంలో, నగరంలోని కాల్వొడ్డు, ప్రకాష్‌నగర్, ధంసలాపురం తదితర ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందజేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **శీలం పద్మ**, W/o : రవి, వయస్సు : 40 సం||లు, **వృత్తి :** కూలి, **నివాసం :** ఇ.నెం. 13-5-4, కైకొండాయిగూడెం, మల్లెమడుగు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని, మల్లెమడుగు రెవిన్యూ ఇలాకాలోని, కైకొండాయిగూడెం నందు గల ఇ.నెం. 13-5-4, (PTIN No. 1106044684) గల R.C.C. & A.C.Sheet Roof House, సంబంధింత ఖాళీ స్థల యుక్తముగా మొత్తం విస్తీర్ణం. 145-60 చ||గ||లు = 121-74 చ||మీ||లు, నిర్మాణ వైశాల్యం. R.C.C. Roof House : 261-00 చ||అ||లు, A.C.Sheet Roof (Including Toilets) : 517-00 చ||అ||, కలిగి అందుగల విద్యుత్ ఫిట్టింగ్స్, శానిటరీ ఫిట్టింగులు, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 17/2022** గల స్థిరాస్తి మొత్తమునకు హద్దులు : **తూర్పు:** మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, **పడమర :** వెంకట నారాయణ గారి ఇల్లు, **ఉత్తరం :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం :** కె.బాబు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

బీఆర్ఎస్ నేతలపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 3: మున్నేరు ముంపు బాధితలను పరామర్శించేందుకు వచ్చిన బీఆర్ఎస్ నేతలపై దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం టౌన్ ఏసీపీ రమణమూర్తిని కలిసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు బచ్చు విజయ్‌కుమార్, తాజుద్దీన్, మెంతుల శ్రీశైలం, బీఆర్ఎస్ న్యాయవిభాగం నాయకులు కొత్త వెంకటేశ్వరరావు, బిచ్చాల తిరులమరావు, మేకల సుగుణాకరావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME
I, **SHAIK AZEEZ,** S/o, **BASUMIYA** (Old Name) R/o. HIG 15, ROAD NO.1, 1ST PHASE, KPHB COLONY, KUKATPALLY, CYBERABAD, MEDCHAL - 500072. T.S. Hereby Change my Name as **SHAIK AZEEZ,** S/o. **SHAIK MADAR SAHEB** (New Name) for all purpose.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరాబ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కిన్నెర తిరుపతమ్మ** W/o: రమేష్, వయస్సు: 33సం||లు, **నివాసం :** గన్నవరం గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 6 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరాసబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్ గన్నవరం గ్రామపంచాయితీలో చేరిన గన్నవరం గ్రామ రెవిన్యూ రికార్డునకు చెందిన నివేశన స్థలము విస్తీర్ణము :216.66 చ||గ|| అందుకు సరియగు 181.14 చ||మీ|| లు అందు గల ఇంటి నెంబరు : 6-12/2 గా గల గృహము యొక్క ఎసిసి నిర్మాణ వైశాల్యం :180. Sq.Fts **డాక్యుమెంట్ నెం.2323/2024,** ఆర్‌సిసి నిర్మాణ వైశాల్యం 260 Sq.Fts, వయస్సు : 15సం||లు వార్షిక అద్దె రూ. 6,000/- అట్టి స్థిరాస్తి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** శాంతయ్య ఖాళీ స్థలము, **పడమర :** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరము :** కారుమంచి యాకోబు ఖాళీ స్థలము, **దక్షిణము :** గ్రామపంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- సాయం కోసం మూడ్రోజులుగా ఎదురుచూపులు
- విపత్తులోనూ కాంగ్రెస్ విమర్శలు సిగ్గుచేటు
- మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

కస్నాతండావాసులకు ధైర్యం చెబుతున్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్/ కూసుమంచి(నేలకొండపల్లి), సెప్టెంబర్ 3 : వరద బాధితులను అప్రమత్తం చేయడంలో, వరద ఉధృతి తగ్గిన తరువాత సాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని సాయిగణేష్ నగర్‌లో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాల్సిన తరుణంలో సాయం చేయకపోగా విపక్షాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. వదర ఉధృతి తగ్గి మూడురోజులు కావస్తున్నా కనీసం మండలంలోని తీర్థాల, రాజీవ్ గృహకల్ప, టీచర్స్‌కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వాల్యాతండా, కస్నాతండా, తనగంపాడు, జలరగం నగర్, నాయుడుపేటలో అటు ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ సాయయక చర్యలు చేపట్టడంలేదన్నారు. వరద బాధితుల పరిస్థితిని చూస్తే ప్రతిఒక్కరికీ దుఖం వస్తున్నదని, ప్రభుత్వంలో మాత్రం ఏమాత్రం చలనం రావడం లేదన్నారు. బాధితులకు తాగునీరు, ఆహారం, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాల్సింది పోయి ప్రచారం ఆర్భాటం చేయడం సిగ్గుచేటన్నారు. ఎక్కడికి పోయినా నాటి సీఎం కేసీఆర్ పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఒక్కో బాధిత కుటుంబానికి రూ.లక్ష సాయం చేయాలన్నారు. ఇండ్లు దెబ్బతిన్న వారికి సొంతగృహాలు, విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, నాయకులు ఉన్నం బ్రహ్మయ్య, గూడ సంజీవ రెడ్డి, ముత్యం క్రిష్ణారావు, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్‌నాయక్, పేరం వెంకటేశ్వర్లు, మేకల ఉదయ్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయం అందేవరకు కొట్లాడుతాం

వరద బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చే సాయం అందే వరకు బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. రాజీవ్ గృహకల్ప, దానవాయిగూడెం, తీర్థాల, తనగంపాడు, కస్నాతండా, వాల్యాతండా గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. దెబ్బతిన్న ఇండ్లు, నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. నేలకొడపల్లి మండలం సుర్దేపల్లి, రామచందాపురం, కట్టుకాసారం ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, హుస్సేన్ పాల్గొన్నారు.

చెదిరిన 'పాలేరు'

- ఎటుచూసినా భీతావహం..
- తీరని నష్టం..
- నీటమునిగిన మినీ హైడెల్ ప్రాజెక్టు
- ఎక్కిడికక్కడ కొట్టుకుపోయిన రోడ్లు
- మత్స్య పరిశోధనా కేంద్రానికి నష్టం
- 'భక్తరామదాసు'లో మునిగిన మోటర్ల

పాలేరు వరదకు కొట్టుకుపోయిన సూర్యాపేట - ఖమ్మం రోడ్డు

కూసుమంచి, సెప్టెంబర్ 3: వర్షాలు, వరదల కారణంగా పాలేరు జలాశయం చుట్టూ ఉన్న గ్రామాలు చిగురుటాకులా వణికి చెదిరిపోయాయి. సుమారు పదికి పైగా గ్రామాల్లోని ప్రజలు నిరాశ్రయులయ్యారు. వరద ఉధృతి సోమ, మంగళవారాల్లో కాస్త తగ్గడంతో దాని తీవ్రత స్పష్టమవుతోంది. మినీ హైడెల్ ప్రాజెక్టు, మత్స్య పరిశోధనా కేంద్రం నీటమునిగాయి. వేలాది ఎకరాల వరి పంట నీటిపాలైంది. పలు రోడ్లు పూర్తిగా కొట్టుకొనిపోయాయి. ఎక్కడ చూసినా కొట్టుకొచ్చిన జేసీబీలు, ట్రాక్టర్లు, డోజర్లు, ఇతర వాహనాలు కన్పిస్తున్నాయి. ఆదివారం మునిగిన పెట్రోల్ పంపు సోమవారం కాస్త తేలి కన్పించింది.

పాలేరు రిజర్వాయర్ చరిత్రలో ఎన్నడూ రానంత వరద శని, ఆదివారాల్లో వచ్చింది. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు ధ్వంసమయ్యాయి. వేలాది ఎకరాల్లో దెబ్బతినడంతో కర్షకులకు కొలుకోలేని పరిస్థితి ఏర్పడింది. పాలేరు పెద్ద కాలువకు రెండు చోట్ల గండ్లు పడ్డాయి. మినీ హైడెల్ ప్రాజెక్టులోని మోటర్లు పూర్తిగా నీటిలో మునిగాయి. 1.50 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు రావడంతో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, మోటర్లు, ట్రాన్స్‌ఫార్మార్లు కొట్టుకుపోయాయి. వరద తగ్గడంతో నెమ్మదిగా ఇళ్లకు చేరుతున్న ప్రజలు తమ ఇళ్ల పరిస్థితి చూసి కన్నీరుమున్నీరవుతున్నారు. కట్టుబట్టలు మినహా సర్వమూ కొట్టుకుపోవడంతో కన్నీటిపర్యంతమవుతున్నారు. పాలేరు, నానుతండా, హట్యాతండా, నాయకన్‌గూడెం, బెస్తబజారు, నర్సింహులగూడెం, జక్కేపల్లి, ఈశ్వరమాధారం, మంగలితండా తదితర గ్రామాల్లో వేలాది మందికి నష్టం జరిగింది.

నీట మునిగిన భక్తరామదాసు ప్రాజెక్టు..

పాలేరు నియోజకవర్గంలో 60 వేల ఎకరాలకు సాగు నీరందించే భక్తరాదాసు ఎత్తిపోతల పథకంలోని మోటర్లు నీటిలోనే మునిగి ఉన్నాయి. కోట్లాది రూపాయల నష్టం జరిగింది.

రాకపోకలకు అనుమతి..

సూర్యాపేట – ఖమ్మం జాతీయ రహదారిలో పాలేరు అలుగుల డౌన్ స్ట్రీమ్‌లో ఉన్న రహదారి బ్రిడ్జి దెబ్బతినడంతో రాకపోకలను వన్ వే లో అనుమతించారు. వాహనాలన్నీ కూసుమంచి నుంచి నేలకొండపల్లి రోడ్డులోకి వెళ్లి అక్కడి నుంచి హైవే మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. పాలేరు – నాయకన్‌గూడెం రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలు బంద్ చేశారు. నర్సింహులడెం – పాలేరు, నర్సింహులగూడెం – కొత్తూరు, నర్సింహులలగూడెం – చౌటపల్లి, కిష్టాపురం – సీతారాంపురం, పెరికసింగారం – రాజుపేట, జక్కేపల్లి – చనుపల్లి సహ పలు గ్రామాల లింక్ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి.

పంట పొలాల్లో ఇసుక మేటలు

- రహదారులన్నీ అస్తవ్యస్తం
- ముంపు ప్రాంతాల్లో పర్యటించిన నేతలు

ఖమ్మం జిల్లాలో వరదల ధాటికి పంట పొలాల్లో ఇసుక మేటలు వేసింది. రహదారులన్నీ అస్తవ్యస్తంగా మారాయి. కొన్నిచోట్ల బ్రిడ్జిలు సైతం కొట్టుకుపోయాయి. ఇండ్లు దెబ్బతిన్నాయి. మొత్తానికి వరదలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయా ముంపుప్రాంతాల్లో వివిధ పార్టీల నేతలు పర్యటించి బాధితులను ఓదార్చారు. పలుచోట్ల బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు సైతం సహాయక చర్యల్లో పాల్గొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో పర్యటించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి ఖమ్మంరూరల్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిర మండలాల్లో పర్యటించి వరద బాధితులకు భరోసా కల్పించారు. – నమస్తే నెట్‌వర్క్

ఖమ్మం రూరల్ : బాధిత కుటుంబాలను ఓదార్చుతున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్ : సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీపీ సునీల్‌దత్

ఖమ్మం రూరల్ : నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపీ రఘురామరెడ్డి

చింతకాని : చిన్నమండవ గ్రామంలో వరద ధాటికి కొట్టుకుపోయిన పత్తిపైరు

చింతకాని : శ్రమదానం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గణేష్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : కమిషనర్ సునీల్ దత్

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 3: జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా నిర్వాహకులు విగ్రహ ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రొటోకాల్ వెబ్ సైట్ https;//policeportal.tspolice. gov.in ద్వారా నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న తరువాత పోలీస్‌స్టేషన్ నుంచి అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు.

వేగంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు : ఎస్ఈ

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 3: వరద ముంపు ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ లైన్ల మరమ్మతు పనులను వేగంగా నిర్వహిస్తున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సురేందర్ తెలిపారు. ప్రజలకు వెంటనే విద్యుత్ సరఫరాను అందించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎస్‌బీఐటీ విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 3: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 13మంది ఉద్యోగాలు దక్కించుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్స్, అధ్యాపకులు అభినందించారు.

నేటి నుంచి దోస్త్ స్పెషల్ డ్రైవ్ ప్రవేశాలు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 3: డిగ్రీలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందేందుకు బుధవారం నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాకీరుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వరద బాధితులకు ఆహారం, నిత్యావసరాలు పంపిణీ

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 3: ఖమ్మం నగరంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కుటుంబాలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200మందికి రూ.వెయ్యి విలువ చేస్తే నిత్యావసర వస్తువులు అందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సెంట్రల్ ఆధ్వర్యంలో ఆహార పంపిణీ చేశారు. పలు పాఠశాలల ఆధ్వర్యంలో అన్నదానం, దుస్తుల పంపిణీ చేశారు.

చదువు సాగేది ఎలా...

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 3: మున్నేరు వరదలకు నయాబజార్ కళాశాల కళావిహీనంగా మారింది. కళాశాల గ్రౌండ్ ఫ్లోర్‌లో తరగతి గదులు, స్టాఫ్ రూమ్, ఆఫీస్ రూమ్, లైబ్రరీ, వృత్తి విద్య ప్రయోగశాలలు, లైబరీ పుస్తకాలు తడిసిపోయాయి. బుధవారం తరగతులు ప్రారంభమవుతున్నా చదువు సాగే పరిస్థితులు కనబడని స్థితి నెలకొంది.

బాధితులకు కార్పొరేటర్ తోట ఆధ్వర్యంలో అన్నదానం

ఖమ్మం, సెప్టెంబర్ 3: 33వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం ఆధ్వర్యంలో నగరంలోని 30, 35 డివిజన్‌లోని వరద బాధితులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తోట వీరభద్రం మాట్లాడుతూ.. కష్టం వచ్చిన వారికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

రిటర్నింగ్‌వాల్ ఇచ్చింది కేసీఆర్.. తెచ్చింది కందాళ

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 3: మున్నేరుకు రిటర్నింగ్ వాల్ ఇచ్చింది కేసీఆర్ అని, ఇచ్చారని. అనుమతులు, నిధులు తీసుకొచ్చింది మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అని బీఆర్ఎస్ మండల శాఖ మంగళవారం ఒక ప్రనటనలో తెలిపింది. సోమవారం మండలంలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి 650 కోట్లతో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని చెప్పడం పట్ల వారు ఆక్షేపణ వ్యక్తం చేశారు. అప్పటి పాలేరు ఎమ్మెల్యే కందాల ముంపు ప్రాంతాల వాసుల ఇబ్బందులను నాటి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతోనే తక్షణం రూ.690.52 కోట్ల నిధులను కేటాయించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలపై ప్రజలు ఆలోచన చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పంటల పరిశీలన

రఘునాథపాలెం, సెప్టెంబర్ 3 : మున్నేరు వరద ఉధృతికి దాని పరీవాహకంలోని ఖమ్మం జిల్లా ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట ప్రాంతంలో కొట్టుకుపోయిన పంటలను ఖమ్మం డీఏవో పుల్లయ్య పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సోమవారం క్షేత్రస్థాయికి వెళ్లిన ఆయన.. దెబ్బతిన్న పంటలను పరిశీంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామన్నపేట రైతువేదికలో నిర్వహిస్తున్న రుణమాఫీ కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని పరిశీలించారు.

యువ శాస్త్రవేత్త కుటుంబానికి అండగా ఉంటాం.. సీఎం రేవంత్‌రెడ్డి

అశ్వని కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కారేపల్లి, సెప్టెంబర్ 3 : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద ఆకేరు వాగులో గల్లంతై మృతిచెందిన యువ శాస్త్రవేత్త అశ్వని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారంతండాలోని అశ్వని స్వగృహానికి చేరుకున్న సీఎం.. అశ్వని, ఆమె తండ్రి మోతీలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులు నేజీ, అశోక్‌లను పరామర్శించి ఓదార్చారు. అశ్వని సోదరుడు అశోక్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్య ఉన్నారు.

డీసీసీబీ సీఈవో రెహమాన్‌పై సస్పెన్షన్ వేటు

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 3: ఖమ్మం డీసీసీబీ సీఈవో అబ్దుల్ ఉర్ రెహమాన్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర రిజిస్ట్రార్ డైరెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పంటల రుణమాఫీ విషయంలో నిర్లక్ష్యం వహించిన కారణంగా సస్పెండ్ అయినట్లు అధికారులు తెలిపారు. డీసీసీబీ పరిధిలోని 154 మంది రైతులకు అర్హత ఉన్నా రుణమాఫీ కాకపోవడం, కటాఫ్ డేట్ అయిపోయిన తరువాత చనిపోయిన రైతుకు రుణమాఫీ చేయడం, రూ.2 లక్షల వరకు రుణమాఫీ లిమిట్ కాగా.. ఓ రైతుకు రూ.2.50 లక్షల రుణమాఫీ వంటి కారణాలతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశాలపై విచారణ చేపట్టిన జిల్లా సహకార డిప్యూటీ రిజిస్ట్రార్ రాష్ట్ర రిజిస్ట్రార్‌కు నివేదిక పంపారు. ఈ మేరకు రాష్ట్ర రిజిస్ట్రార్.. డీసీసీబీ సీఈవో రెహమాన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాత్కలిక సీఈవో జిల్లా సహకార అధికారి గంగాధర్‌ను నియమించినట్లు విశ్వసనీయ సమాచారం.

నేటి నుంచి ఐదురోజులు ఏఎంసీకి సెలవులు

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 3: బుధవారం నుంచి ఐదురోజుల పాటు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో క్రయవిక్రయాలకు సెలవు ఉంటుందని ఏఎంసీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. బుధ, గురు, శుక్రవారాల్లో వర్తక సంఘం వ్యాపారుల విజ్ఞప్తి మేరకు సెలవు ప్రకటించినట్లు చెప్పారు. వారంతం కారణంగా శని, ఆదివారాల్లో సెలవులు ఉంటాయని తెలిపారు. సోమవారం తిరిగి మార్కెట్లో యథావిధిగా క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు.

మధుకాన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కూసుమంచి(నేలకొండపల్లి),సెప్టెంబర్ 3: రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా ఫ్యాక్టరీ ఎండీ నామా కృష్ణయ్య నేతృత్వంలో వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వరద ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. హెచ్‌ఆర్ సురేశ్, సిబ్బందితో కలిసి పాల్గొనగా వైస్ ప్రెసిడెంట్ కోటయ్య పనులను పర్యవేక్షించి సోమ, మంగళవారాల్లో మూడు గ్రామాల్లోని ప్రజలతో కలిసి మాట్లాడి రైతులను అండగా నిలుస్తామన్నారు. ఎండీ కృష్ణయ్య మాట్లాడుతూ.. తమ ఫ్యాక్టరీ పరిధిలోని అనేక గ్రామాల్లోకి వదర రావడటంతో నిరాశ్రయులైన వారికి అండగా నిలుస్తామని తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీలోని పలు ప్రాంతాల్లోకి వరద రావడంతో కొంత నష్టం జరిగిందని తెలిపారు.

సర్టిఫికెట్ల జారీకి 11న ప్రత్యేక శిబిరం: కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 3: ఇటీవలి వర్షాలు, వరదల్లో సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి తిరిగి సర్టిఫికెట్లు జారీ చేసేందుకు ఈ నెల 11న ప్రత్యేక శిబిరాన్ని కలెక్టరేట్‌లో ఏర్పాటుచేయనున్నట్లు ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో అడ్మిషన్లు సహా అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాల్‌టికెట్ నెంబర్లు తెలియజేస్తే వారికి వెంటనే ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు.

గుప్త నిధి కోసం తవ్వకాలు

కూసుమంచి, సెప్టెంబర్ 3: గుప్తనిధి కోసం వందల సంవత్సరాల చరిత్ర గల వేణుగోపాల స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపిన ఘటన మండలంలోని పెరికసింగారంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. సోమవారం పూజా కార్యక్రమాలు ముగించుకొని తాళాలు వేసి ఇంటికి వెళ్లిన పూజారి మంగళవారం ఉదయం గుడికి రాగానే గుడిలోని కళ్యాణ మండపం బండ పగులగొట్టి దాంట్లోచి సుమారు ఒక ట్రక్కు ఇసుకను తొడినట్లు గమనించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సీఐ సంజీవ్ నేతృత్వంలో ఎస్సై నాగరాజు, క్లూజ్ టీం ఘటన స్థలంలో వేలిముద్రలు సేకరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3: చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తానంచర్ల మండలం బికమళ్ల గ్రామానికి చెందిన మస్కపురం పర్వతాలు అతని భార్య భవాని రెండేళ్లుగా మండలంలోని దమ్మాయిగూడెంలో నివాసముంటున్నారు. భర్యాభర్తలిద్దరూ తరుచూ గొడవ పడేవారు. ఈ నేపథ్యంలో గత నెల 26న ఇద్దరికీ గొడవ జరిగింది. భార్య భవాని అమె అన్న మండలంలోని తిప్పారెడ్డిగూడేనికి చెందిన ఆదిముల వెంకన్న ఇద్దరూ కలిసి భర్త పర్వతాలును కొట్టారు. ప్రాణాపాయ స్థితిలోఉన్న అతన్ని హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భార్య భవాని, బావమరిది వెంకన్నపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారికి ఇద్దరు పిల్లలున్నారు.

కాంగ్రెస్ గుండాల దాడి హేమమైన చర్య

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 3: ఖమ్మంలో వరద బాధితులను పరామర్శిస్తున్న బీఆర్ఎస నేత హరీష్‌రావుపై కాంగ్రెస్ గుండాలు దాచాయడం హేమమైన చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న తెలిపారు. తిరుమలాయపాలెంలో మంగళవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

మధిర, సెప్టెంబర్ 3: మైనర్‌ను వేదిస్తున్న వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు మధిర టౌన్ ఎస్ఐ సంధ్య మంగళవారం తెలిపారు. వైరాకు చెందిన మడక నాగు కారు డ్రైవరుగా పనిచేస్తున్నాడు. మధిర పట్టణానికి చెందిన ఓ కుటుంబంతో పరిచయం ఏర్పచుకొని తరచూ వారి ఇంటికి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో ఆ ఇంటిలో ఎవరూ లేని సమయంలో 9వ తరగతి చదువుతున్న మైనర్‌ను వేధింపులకు గురి చేశాడు. బాలిక విషయాన్ని తల్లిదండ్రులకు తెలపింది. తండ్రి ఫిర్యాదు మేరకు నాగుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు.

వరద బాధితులకు 100 క్వింటాళ్ల బియ్యం


బియ్యం అందచేస్తున్న బొమ్మ రాజేశ్వరరావు

ఖమ్మం, సెప్టెంబర్ 3: జిల్లాలో భారీ వర్షాలు, వరదలతో నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి, కలెక్టర్ (సివిల్ సప్లయ్)ల సూచన మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మ రాజేశ్వరరావు, జవ్వాజి నగేష్ వంద క్వింటాళ్ల బియ్యాన్ని బాధిత కుటుంబాలకు పంపిణీ చేసేందుకు కలెక్టరేట్‌లో మంగళవారం అందజేశారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ట్రెజరర్ చలువాది నగేష్, బొమ్మ మధు, అర్జున్ రావు, అచ్యుత్‌రావు, గణపతిరావు పాల్గొన్నారు.